మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| రంగారెడ్డి | శుక్రవారం | 17-10-2025 | సంపుటి : 14 | సంచిక :131 | పేజీలు :8 | వెల : 3 రూ |
| RangaReddy | Friday | 17-10-2025 | Volume :14 | Issue:131 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


## మంత్రి కూతురి ఆరోపణలపై విచారణ చేయాల్సిందే: రామచంద్ర రావు



**హైదరాబాద్, అక్టోబర్ 16 (నమస్తే హైదరాబాద్)** డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వివాదంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. సిమెంట్ ఫ్యాక్టరీ యజమానిని బెదిరించడంలో పెద్దవారి హస్తముందని కొండా కుటుంబ సభ్యులు అంటున్నారని.. దీని వెనుక ఎవరెవరు ఉన్నారో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. 'పోలీసులు ఓ మంత్రి ఇంట్లోకి వెళ్ళారు. మంత్రి కూతురు.. సీఎం రేవంత్ రెడ్డితో పాటు అనేక మందిపై ఎలిగేషన్ చేశారు. సిమెంట్ కంపెనీల యజమానులను బెదిరింపులకు పాల్పడినట్లు చెప్పారు. కాంగ్రెస్, కరెప్షన్ సమానంగా ప్రయాణం చేస్తున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ దీనిపై వివరణ ఇవ్వాలి. ఇది దోచుకునే ప్రభుత్వంగా మారిపోతోంది. టికెట్‌లు కూడా దోచుకునే వారికే ఇస్తున్నారు' అని మండిపడ్డారు. మంత్రి కూతురు చేసిన ఆరోపణలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం దోచుకున్న సొత్తు పంచుకుంటున్నారని.. ఇప్పుడు దోచుకున్న సొత్తు పెంచుకునేందుకు తప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం దోచుకునే ప్రభుత్వమా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తెలంగాణను దోచుకున్న పార్టీలను ఓడించాలన్నారు. కాంగ్రెస్ డీఎన్ఏ.. అవినీతి, తప్పుడు పాలన, దోపిడీ అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలపాలని బీజేపీ డిమాండ్ చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు వెల్లడించారు.రామచంద్ర రావు ఇంకా మాట్లాడుతూ.. స్థానికంగా తయారైన వస్తువులు కొనుగోలు చేసే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. చేతి వృత్తులు భారత దేశంలో అనేక వస్తువులు ఉన్నాయని.. భూవనగిరి, గద్వాల, సిరిసిల్ల వంటి ప్రాంతాల్లో చేతి వృత్తులకు ప్రత్యేకత ఉందని తెలిపారు. ఇలాంటి వృత్తి చేసేవారు ఈ మధ్య ఆత్మహత్యలు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. వీరికి ఉపాధి అవకాశాలు కల్పించేలా స్థానికంగా తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని బీజేపీ ఆలోచన చేస్తోందన్నారు. భారత వస్తువులకు బయట కూడా డిమాండ్ రావాలని.. ఈ

2లో



# తెలంగాణ కేబినెట్ భేటీ..

**హైదరాబాద్, అక్టోబర్ 16 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో ఇవాళ(గురువారం) మంత్రి మండలి సమావేశం ఏర్పాటు అయింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేబినెట్‌తో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్-2 టెండర్లపై చర్చించినట్లు సమాచారం. మెట్రో ఫేజ్-2పై సమావేశంలో ఓ నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే, కేబినెట్ భేటీకి మంత్రి కొండా సురేఖ హాజరు కాలేదు. తన ఇంటికి పోలీసులు రావడంపై ఆగ్రహంగా ఉన్నారు మంత్రి కొండా సురేఖ. ఈ నేపథ్యంలోనే కేబినెట్ భేటీకి రాకూడదని మంత్రి సురేఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్లపై చర్చ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సుప్రీంకోర్టులో వేసిన %ంశ్రీజా% డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించారు. ఈ కేసును వాదించిన సీనియర్ న్యాయ వాదులు, న్యాయ నిపుణుల సలహాలు సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల్లో న్యాయ నిపుణుల అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

**కొత్త వ్యవసాయ కళాశాలలు**

అలాగే, జయశంకర్ వర్సిటీకి మూడు కొత్త వ్యవసాయ కళాశాలలకు కేబినేట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి నల్లగొండ, నిజామాబాద్ వికారాబాద్ జిల్లాల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు.. డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు మంత్రి మండలి నిర్ణయించింది. అలాగే,ఆర్ అండ్ బీ హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.10,500 కోట్లతో నిర్మించే 5500 కిలోమీటర్ల హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదించింది. త్వరలో టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

# మోదీకి ట్రంప్ అంటే భయం..

## రష్యా చమురు కొనుగోళ్ల నిలిపివేత ప్రకటనపై రాహుల్ గాంధీ



**ఇంటర్నెట్ డెస్క్: అక్టోబర్ 16 (నమస్తే హైదరాబాద్)** రష్యా చమురు కొనుగోళ్లను నిలిపివేస్తామని ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసి వ్యాఖ్యలు ప్రస్తుతం భారీ కలకలాన్ని రేపాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రధానిపై విమర్శలు ఎక్కుపెట్టారు. భారత విదేశాంగ విధానాన్ని మోదీ ట్రంప్ చేతుల్లో పెట్టారని ఘాటు వ్యాఖ్యలు చేసింది. మోదీకి ట్రంప్ అంటే భయం అని వ్యాఖ్యానించారుప్రధాని మోదీకి ట్రంప్ అంటే భయం. రష్యా చమురు కొనుగోళ్లపై ట్రంప్ ప్రకటన చేసేందుకు ప్రధాని అనుమతించారు. ట్రంప్ ఏం చేసినా పట్టించుకోకుండా శుభాకాంక్షల మెసేజీలు పంపుతూనే ఉన్నారు. ఆర్థికమంత్రి అమెరికా పర్యటనను రద్దు చేశారు. ఈజిప్టులో గాజా శాంతి ఒప్పందం కార్యక్రమానికి ప్రధాని వెళ్లలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ ప్రకటనలను ఖండించట్లేదు' అంటూ పోస్టు పెట్టారు అంతకుముందు కాంగ్రెస్ పార్టీ కూడా ట్రంప్ కామెంట్స్‌పై స్పందించింది. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించింది. రష్యాకు భారత్ సన్నిహిత మిత్రదేశమని గుర్తు చేసింది. భారత గౌరవాన్ని దిగజార్చారని మోదీపై మండిపడింది. 'ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి దేశ గౌరవాన్ని దిగజార్చారు. ట్రంప్ విమర్శలకు వెనకడుగు వేశారు. రష్యా చమురు కొనుగోలు చేయబోమని హామీ ఇచ్చారు. మోదీ బలహీన ప్రధాని అని దీంతో మరోసారి స్పష్టమైంది. మోదీ చర్యల వల్ల భారత విదేశాంగ విధానం అస్తవ్యస్తంగా మారింది' అని కాంగ్రెస్ పార్టీ ట్వీట్ చేసింది. రష్యా ఎప్పటి నుంచో భారత్‌కు సన్నిహిత మిత్రదేశమని పేర్కొంది. వ్యక్తిగత స్నేహం కోసం ఈ బంధాన్ని డ్యామేజ్ చేయొద్దని కోరింది. రష్యా చమురు కొనుగోలు నిలిపివేస్తానని ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారంటూ బుధవారం డోనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఇది తక్షణం జరిగే పనికాదని, కొంత సమయం పడుతుందని కూడా తెలిపారు.

# మా దారులు వేరయ్యాయి

**హైదరాబాద్, అక్టోబర్ 16 (నమస్తే హైదరాబాద్)** చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకొనే మనస్తత్వం తనది కాదని, అందుకే.. జాగృతి జనంబాటలో తన తండ్రి కేసీఆర్ ఫొటో పెట్టడం లేదని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపేర్కొన్నారు. తాను బీఆర్ఎస్?లో లేను ప్రజల కోసం ఏం చేయాలన్న దానిపై తోవ వెతుక్కుంటున్నా... 'మా దారులు వేరయ్యాయి.. అలాంటప్పుడు ఆయన ఫొటో లేకుండా ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నా' అని అన్నారు. బుధవారం బంజారాహిల్స్ జాగృతి కార్యక్రమంలో ఈనెల 25 నుంచి ఫిబ్రవరి 13 వరకు చేపట్టనున్న జనంబాట.. పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం కవిత విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ అనే చెట్టునీడలో ఉన్న అన్ని రోజులూ ఆ చెట్టును దుర్మార్గుల బారి నుంచి కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు చేశానన్నారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడినందుకే కుట్ర చేసి పార్టీ నుంచి పంపిచారని ఆవేదన వ్యక్తంచేశారు. ఒక పార్టీ అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఫొటోతో జనం బాటపట్టడం నైతికతకాదని తెలిసి అలాంటి పని చేయడం లేదన్నారు. ఇది అగౌరవపరిచే ఉద్దేశం ఏ మాత్రమూ కాదన్నారు. తన తండ్రి లేకుండా తెలంగాణ ఉద్యమం, ప్రత్యేక రాష్ట్రం లేదన్నారు. తెలంగాణ జాగృతి మొదలు పెట్టినప్పుడు కేవలం జయశంకర్ సార్ ఫొటో



మాత్రమే ఉండేదని, బీఆర్ఎస్ అధికారం లోకి వచ్చాకే జాగృతిలో కేసీఆర్ ఫొటో పెట్టామని గుర్తుచేశారు. అప్పుడే భవిష్యత్ కార్యాచరణ ప్రజల అభిప్రాయా లను తెలుసుకొని వారిచ్చే సలహాలు, సూచనల ఆధారంగానే భవిష్యత్ కార్యా చరణ ఉంటుందని కవిత పేర్కొ న్నారు. ప్రజల మనోగతం తెలుసుకు నేందుకు గాను అన్ని వర్గాల వారిని కలిసేందుకు జాగృతి ఆధ్వర్యంలో 'జనం బాట' చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 25న నిజామాబాద్ జిల్లా నుంచి జనంబాట యాత్ర (ఇది పాదయాత్రకాదు) ప్రారంభి స్తామన్నారు. 4 నెలల పాటు ప్రతీ జిల్లాలో రెండు రోజుల చొప్పున అన్ని వర్గాలతో సమావేశమై చర్చలు జరుపుతామన్నారు. కార్యక్రమం పూర్తయ్యాక అన్ని వర్గాల నుంచి వచ్చే అభిప్రాయాలను బట్టి కొత్త పార్టీ ఏర్పాటుపై నిర్ణయం ఉంటుందని వెల్లడించారు. ఆ మేరకు యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# బోగస్ ఓట్లపై పిటీషన్..


## హైకోర్ట్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్టోబర్ 16 (నమస్తే హైదరాబాద్)** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బోగస్ ఓట్లపై మాజీ మంత్రి కేటీఆర్ , జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. పిటిషన్లపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే ఎలక్టోరల్స్‌ను ఈసీ రివిజన్ చేస్తోందని.. ఈ సమయంలో ఎలాంటి డైరెక్షన్ అవసరం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది హైకోర్టు. ఓటు చోరీపై హైకోర్టులో బీఆర్ఎస్ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా.. ఈరోజు (గురువారం) విచారణ జరిగింది. బీఆర్ఎస్ తరపు న్యాయవాది మాట్లా డుతూ.. జూబ్లీహిల్స్‌తో సంబం ధంలేని వారు ఓటరు జాబితాలో చేరా రని తెలిపారు. బోగస్ ఓట్లపై ఎన్నికల సంఘానికి ఆధారాలు సమర్పిం చామని వాదనలు వినిపించారు. ఈసీ తరపు లాయర్ మాట్లా డుతూ.. బీఆర్ఎస్ రిప్రజెంటేషన్‌లపై ఎన్నికల అధికారిని ఆదేశిం చామని.. నివేదికను బట్టి చర్యలు

2లో

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో రేవంత్ సర్కార్‌కు షాక్

**ఇంటర్నెట్ డెస్క్, అక్టోబర్ 16 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు జీవోపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ షాక్ తగిలింది. అత్యున్నత న్యాయస్థానం స్పెషల్ లీవ్ పిటిషన్‌ను విచారిం చేందుకు నిరాకరిస్తూ డిస్మిస్ చేసింది. హైకోర్టులో ఈ అంశం పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని తేల్చి చెప్పింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం తదుపరి తీసుకునే చర్యలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కాసేపట్లో జరుగనున్న కేబినెట్ భేటీలో ఈ అంశంపై




చర్చిస్తారా? అనే సందేహం వ్యక్తమౌతోంది.రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు జీవోపై సుప్రీంకోర్టులో గురువారం విచారణ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఈ అంశంపై తక్షణమే జోక్యం చేసుకోవాలని న్యాయస్థానాన్ని కోరారు. రిజర్వేషన్లు 50శాతం మించొద్దనే అభిప్రాయం సరికాదని కోర్టుకు వివరించారు. ఇందిరా సహానీ కేసులోనూ 50శాతం పరమితి దాటొచ్చని ఉందని గుర్తు చేశారు.

2లో

## మంత్రి కూతురి ఆరోపణలపై విచారణ చేయాల్సిందే: రామచంద్ర రావు

ప్రభావం ఆర్థిక వ్యవస్థపై కూడా ఉంటుందన్నారు. బీజేపీ వచ్చిన తర్వాత లెఫ్ట్ వింగ్ ఎక్స్ట్రీమిజంను నిర్మూలిస్తామని చెప్పామని.. నిన్న అనేక మంది మావోలు ప్రభుత్వం ముందు లొంగిపోయారన్నారు. చాలామంది అజ్ఞాతంలో ఉన్న నక్సల్స్ లొంగి పోయారనితెలిపారు. లెఫ్ట్ వింగ్ ఎక్స్ట్రీమిజం ఫ్రీ భారతదేశంగా మారుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు వెల్లడించారు.

# బోగస్ ఓట్లపై పిటీషన్.. హైకోర్ట్ కీలక వ్యాఖ్యలు

తీసుకుంటామని వాదించారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్ట్ ధర్మాసనం బోగస్ ఓట్లపై ఈసీకి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ విచారణను ముగించింది.

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో రేవంత్ సర్కార్‌కు షాక్

దేశంలో ఎక్కడా జరగని విధంగా తెలంగాణలో కులగణన సర్వే జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఇంటింటి సర్వే చేసి లెక్క తేల్చిందని అభిషేక్ సింఘ్వీ న్యాయస్థానానికి వివరించారు.

రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయని.. 3 నెలలు దాటినా బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోలేదని వాదించారు. 3 నెలల్లో నిర్ణయం తీసుకోకపోతే బిల్లు ఆమోదం పొందినట్టేనని సుప్రీం చెప్పిందని.. సుప్రీం తీర్పు ప్రకారం బిల్లు చట్టంగా మారినట్టేనని వాదనలు బలంగా వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం గురువారం పిటిషన్ ను డిస్మిస్ చేసింది. కాగా, రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలు జీవోపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానంలో సవాలు చేసిన విషయం తెలిసిందే.

## మెరుగైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ శాస్త్రీయ ఆలోచన పెంపొందించు కోవాలి కుంటోళ్ళ యాదయ్య




**ఘట్కేసర్ అక్టోబర్ 16 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్ సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులతో స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న శాస్త్రీయ ఆలోచనతో సామాజిక మార్పు కోసం మనం కార్యక్రమాల పట్ల ఇంటరాక్టివ్ కార్యక్రమం గురువారం జరిగింది. స్ఫూర్తి ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు యాదయ్య మాట్లాడుతూ ప్రజలు తన స్వార్థం తో సామాజిక బాధ్యతను విస్మరిస్తున్నారని, నేడు యువతలో శాస్త్రీయ ఆలోచన విధానం కొరవడిందని తెలిపారు. స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శాస్త్రీయ ఆలోచనతో చేపడుతున్న 10 అంశాలను విద్యార్థులకు వివరించారు. సంస్కృతి కళాశాల ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక శ్రేయస్సు కోసం పనిచేస్తున్న సంస్థలతో ఎన్ఎస్ఎస్ కలసి పని చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఆర్గనైజేషన్ సభ్యులు పరుశురాం, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## చిల్పూర్ మండలం వడ్డెర సంఘం అధ్యక్షునిగా శివరాత్రి శంకర్ నియామకం



**చిల్పూర్ అక్టోబర్ 16 (నమస్తే హైదరాబాద్ ):** తెలంగాణ వడ్డెర సంఘం చార్జిబుల్ ట్రస్ట్ చైర్మన్ అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు చిల్పూర్ మండల అధ్యక్షునిగా శివరాత్రి శంకర్ నియమించడం జరిగింది. నాపై నమ్మకంతో మండల బాధ్యతలు ఇచ్చినటువంటి అధ్యక్షుడు ఆయిల మల్లు కి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే కులం కోసం నా వంతు సహసశక్తులు సాయం చేస్తానని తెలియజేస్తున్నాను. నా యొక్క నియమానికి సహకరించినటువంటి రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లపు వెంకటేశు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లపు మల్లికార్జున గారికి నా యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ యొక్క కార్యక్రమంలో పలగుట్ట గ్రామ అధ్యక్షుడు శివరాత్రి కుమారు రాంపూర్ గ్రామ అధ్యక్షుడు పల్ల సమ్మయ్య పలువురు వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ప్రారంభించిన మార్కెట్ చైర్మెన్



**తిరుమలగిరి అక్టోబర్ 16 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** తిరుమలగిరి మండలంలో పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించిన తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యెల్సొజు చామంతి నరేష్‌లి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ ధాన్యాన్ని సరైన తేమ శాతం వచ్చేటట్లు ఆరబెట్టి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అదేవిధంగా సన్నాళ్లకు 500 బోనస్ ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ హరిప్రసాద్



పిఎసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ ఏపీఎం లక్ష్మి వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు మండల కాంగ్రెస్ నాయకులు ధరావత్ జుమీలాల్ దాచేపల్లి వీరశేఖరయ్య మార్కెట్ డైరెక్టర్ వేణుగోపాలరావు దాచుపల్లి వెంకన్న గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి లింగయ్య గుగులోతు సుధాకర్ మాజీ సర్పంచ్ ప్రేమ్ ప్రసాద్ గుగులోతు భాస్కర్ పత్తి పురం సుధాకర్ గిలకొత్తుల రాము గౌడ్ బోండ్ల వంశి తదితరులు పాల్గొన్నారు

# జనగామ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జనగాం ,అక్టోబర్ 16 (నమస్తే హైదరాబాద్)** జనగామ మండలంలోని పలు గ్రామాలలో పిఎసిఎస్ మరియు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.

జనగామ మండలంలోని ఎర్రగొల్లపహాడ్, గానుగుపహాడ్, పెద్దపహాడ్ గ్రామాలలో పిఎసిఎస్ కేంద్రాలు, వడ్లకొండ గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమైంది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు నిర్ణీత మాయిశ్చర్ శాతం మెయింటైన్ చేసిన వెంటనే ధాన్యాన్ని తరలించాలన్నారు. రైతులకు ఎటువంటి



ఇబ్బందులు రాకుండా అన్ని అధికార శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులు గత ఏడాది సన్న వడ్ల బోనస్ బ్యాంకుల నుండి ఇంకా రాలేదని తెలుపగా, ఎమ్మెల్యే బకాయిలను త్వరలో విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో వరి సాగు దిగుబడి 24 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా, ఈసారి సుమారు 140 లక్షల మెట్రిక్ టన్నుల వరి ప్రొక్యూర్మెంట్ జరుగుతోంది. దొడ్డు వడ్లు అధికంగా దిగుబడి వాస్తున్నందున, దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం" అని అన్నారు

## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

**ఉప్పల్, అక్టోబర్ 16 (నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్ పరిధిలోని వి ఎస్ టి కాలనీ, స్నేహపురి కాలనీలలో సుమారు 20 లక్షల రూపాయలు కొనసాగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కార్పోరేటర్ శాంతి శేఖర్ గురువారం మున్సిపల్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. రోడ్డు క్యూరింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించాలని రోజు పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కాలనీ ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు పనులు పూర్తయ్యాక తొలగించిన మట్టిని వెంటనే తరలించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ. వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్, టిఆర్ఎస్ నాయకులు సాయి చంద్ర శేఖర్, సువర్ణ, సుగుణాకర్ రావు, వాసు, రోహిత్, బాబర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




# సెవెన్ హీల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమాన్ కు భూమి పూజ చేసిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, అక్టోబర్ 16 ( నమస్తే హైదరాబాద్): ఉప్పల్ డివిజన్ లోని సెవెన్ హిల్స్ కాలనీ కమాన్(ముఖ ద్వారం) భూమి పూజ గురువారం జరిగింది.భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి విచ్చేశారు.కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీలవాసుల సమక్షంలో కమాన్ శంకుస్థాపన (భూమి పూజ ) వైభవంగా జరిగింది.

సెవెన్ హిల్స్ కాలనీ ముఖద్వరం నిర్మాణానికి సహకరిస్తున్న కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్



ప్రతినిధులను కాలనీ సభ్యులను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమం లో సెవెన్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ గుప్తా ,మధుకర్ రెడ్డి ,విజేందర్ రెడ్డి ,సల్లా ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ ,వెంకటేష్ ,రామ్ రెడ్డి ,లక్ష్మణ చారి ,బాలేశ్వరయ్య ,రామయ్య సోమిరెడ్డి నారాయణ ,సత్తయ్య ,ఎల్లయ్య ,మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# న్యూ భరత్ నగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జాజుల నాగేశ్వర్ గౌడ్ ని అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ న్యూ భారత్ నగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జాజుల నాగేశ్వర్ గౌడ్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు.బండారి లక్ష్మారెడ్డి నూతనంగా అధ్యక్షులు ఎన్నికైన జాజుల నాగేశ్వర్ గౌడ్ ను శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన న్యూ భారత్ నగర్ కాలనీ అధ్యక్షునిగా మీ కాలనీ కోసమై ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నా ఏమైనా పనులు ఉన్నా నా వంతు సహాయ సహకారాలు చేస్తానని మీ కాలనీ లో డెవలప్మెంట్ కోసం ఏది ఉన్న నా దృష్టికి తీసుకురండని సానుకూలంగా స్పందించడం స్పందించారు.ఈ కార్యక్రమంలో న్యూ భరత్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు అన్య బాలకృష్ణ, వేముల దుర్గారెడ్డి, మెట్టు కనుక రెడ్డి, పూస మల్లేష్, కప్పారి ఎల్లేష్ కుమార్, గుండ్లపల్లి మల్లేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్, విగ్రహాల శ్రీకాంత్ చారి, దోమకొండ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# శేఖర్ బస్తీ, నేతాజీ నగర్ కాలనీలకు శాశ్వత భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారం: కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





**ఉప్పల్, అక్టోబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ డివిజన్ ఇంద్రనగర్ పరిధిలోని శేఖర్ బస్తీలో గత ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించింది. ఈ సమస్య వలన ప్రతి వారం లేదా పది రోజులకు ఒకసారి డ్రైనేజీ పైపులు ఓవర్‌ఫ్లో కావడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రజల దీర్ఘకాలిక సమస్యను గుర్తించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు స్వయంగా ముందుకు వచ్చి సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు.

శేఖర్ బస్తీ, నేతాజీ నగర్ కాలనీ వాసుల సమన్వయం, కార్పొరేటర్ కృషి, అధికారుల సహకారంతో భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని కార్పొరేటర్ తెలిపారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన కార్పోరేటర్ అధికారులకు శేఖర్ బస్తి నేతాజీ నగర్ కాలనీవాసులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ రవీందర్, సూపర్వైజర్ కిషన్, అలాగే స్థానిక బస్తి వాసులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అడవి పందుల బెడద పంటల రక్షించుకోవటానికి రైతుల అగచాట్లు



**నమస్తే హైదరాబాద్ :** అతి వృష్టి, అనావృష్టి కారణంగా సమతమతమైన అన్నదాతలు ప్రస్తుతం చేతికి వచ్చిన పంటలను కాపాడుకునేందుకు పడుతున్న బాధలు వర్ణణాతీతం. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు చేతికంది అమ్ముకునే దాకా రైతులకు ఇబ్బందులే. ఎడతెరిపి లేకుండా కురిసినా వర్షాలు, చీడపీడలతో పంటల దిగుబడులపై ప్రభావం చూపుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమయంలో పొట్ట దశలో ఉన్న వరి పంటల పై అడవి పందులు, కోతుల గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తూ పంటలను నాశనం చేస్తూ రైతులకు నష్టం కలగజేస్తున్నాయి. పందుల దాడితో ఒక్కోసారి రైతుల ప్రాణాల మీదికి వస్తున్నది. ప్రకృతి వైపరీత్యాలకు తోడు జంతువులు కల్గించే నష్టంతో అన్నదాతలు కుదేలయ్యే పరిస్థితి నెలకొంది. తాము వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండిస్తున్న పంటలను ఎలా కాపాడుకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. కోతుల బెడదతతో ఆయా గ్రామాల్లో కూరగాయలు మొక్కలు, పండ్ల చెట్లు పెంచుకునే పరిస్థితి లేకపోవడం గమనార్హం. నిత్యం కోతుల కాపలా కాయలేక పోతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలువురు కోతుల నుంచి రక్షించుకోవడానికి పరుగెత్తి కిందపడి కాళ్లు, చేతులు విరగ్గొట్టుకున్నారు. ప్రభుత్వం స్పందించి అడవి పందులు, కోతులను నియంత్రించడంతోపాటు దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

అడవిపందులతో వరి, పత్తి పంటలు ధ్వంసం..

డివిజన్‌లో సుమారు 52 వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో వరి, 9 వేల ఎకరాలకు పైగా పత్తి పంటలను రైతులు సాగు చేస్తున్నారు. అటవీ ప్రాంతం, గ్రామాల సమీపంలో దగ్గరగా ఉన్న పొలాలు, చేలు అనే తేడా లేకుండా అడవి పందులు ధ్వంసం చేస్తుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాల పరిధిలో పత్తి చేన్లు, వరి పొలాలను అడవి పందులు పాడు చేస్తున్నాయి. పత్తి చేనులో 20శాతం పంటను పందులు నాశనం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల నుంచి అడవి పందుల వల్ల వందల ఎకరాల్లో పత్తి దెబ్బ తిన్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి చేలు, వరి పొలాలను పందులు పాడు చేస్తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రధాన రహదారులకు పక్కనే ఉన్న పంట పొలాలు, చేలల్లోకి పగలు, రాత్రి తేడా లేకుండా రావడంతో అన్నదాతలు బెంబేలెత్తిపోతున్నారు. పందుల బెడదను తప్పించడానికి కొందరు రైతులు పాత చీరెలను కొనుగోలు చేసి చేన్ల చుట్టూ కడుతుండగా మరి కొందరు రైతులు గట్లపై కర్రలుపాతి సెంట్రింగ్ వైర్‌ను కడుతున్న ఆశించిన ఫలితాలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పంట పొలాల వద్దకు వెళ్లాలంటేనే రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. గతంలో పందుల దాడిలో కొందరు చనిపోయిన, తీవ్రంగా గాయపడ్డ సంఘటనలున్నాయి.

రైతులకు పలు సూచనలు చేస్తున్నాం అంజనీమిశ్రా, ఏడీఏ, మంథని. డివిజన్ పరిధిలో చేతికి వచ్చిన వరి, పంటలను రైతులు అడవి పందులు, కోతుల భారీ నుంచి రక్షించుకోవటానికి పలు సూచనలు అందిస్తున్నాం. పంటల చుట్టూ కందాలు తవ్వుకోవాలని, గన్, బ్లాస్టింగ్, ఇతర శబ్దాలు వచ్చే మైక్‌లను ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ కనెక్షన్ లేకుండా వైర్ కంచె వేసుకోవాలి. ఏవోలు, ఏఈవోలు ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూ పంటల రక్షణకు రైతులకు సూచనలు చేస్తున్నాం.

# సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలి సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ



వేములవాడ క్రైం, **నమస్తే హైదరాబాద్ :** గ్రామస్థాయిలో సమా చార వ్యవస్థను పటిష్టం చేయాలని ఎస్పీ మహేష్ బి. గీతే అన్నారు. గురు వారం జిల్లా పోలీసు కార్యాలయంలో వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా కేసుల పరిష్కారం శాతం పెంచాలన్నారు. దీంతో నిందితులకు శిక్షలు పడే అవకాశం ఉంటుంద న్నారు. ప్రతి రోజు పోలీస్‌స్టేషన్ పరిధిలో విజబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు, సిబ్బంది పట్టణాలు, గ్రామాలు సందర్శిస్తూ ప్రజలతో సత్సం బంధాలు కొనసాగించాలన్నారు. ఏ చిన్న సంఘటన జరిగినా త్వరగా ఉన్న తాధికారులకు చేరేలా సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయిన బాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదుచేసిన పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉ ండాలన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి బ్లాక్ స్పాట్స్ ఏర్పరచాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో సమన్వయం పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపడం, మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిని గుర్తించాలన్నారు. ప్రతి రోజు వాహన తనిఖీలు చేస్తూ పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, ఆర్‌ఐలు మధుకర్, రమేవ్, యాదగిరి, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఇంటింటికి అందాలి

– మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్



**ఉప్పల్, అక్టోబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాలు ఇంటింటికి అందాలని కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కాప్రా సాయి గౌడ్ అన్నారు. గురువారం మల్లాపూర్ డివి జన్లోని పలు కాలనీలలో కాంగ్రెస్ నా యకులు పాదయాత్ర నిర్వహించారు. ఇం టింటికి తిరుగుతూ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాయిగౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు ఇంటింటికి అందే విధంగా నాయకులు కృషి చేయాలని అందుకు అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా తమవంతు కృషి చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు అందని వారి వివరాలు తీసుకొని వారికి అందేలా కార్యక్రమాలు చేపడతామని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాలనీవాసులుపాల్గొన్నారు.

# తెలంగాణ తొలి సభాపతి మధుసూదనా చారి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బన్నాల ప్రవీణ్



**ఉప్పల్, అక్టోబర్ 16 ( నమస్తే హైదరాబాద్)** తెలంగాణ తొలి సభాపతి, ప్రతిపక్ష నేత,ఎమ్మెల్సీ గౌరవనీయులు మధుసూదనా చారి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

చిల్కానగర్ డివిజన్లో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి వచ్చిన వారిని కలిసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వారికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# టైక్వాండో మాస్టర్ బొబ్బిలి రెడ్డిని అభినందించిన మాజీ మేయర్ అమర్ సింగ్




**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ):**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చేతుల మీదుగా సన్మానం అందుకొన్న తైక్వాండో మాస్టర్ బొబ్బిలి రెడ్డి.ఈనెల పాండిచ్చేరిలో జరిగిన గౌరవ డాక్టరేట్ అవార్డుల కార్యక్రమం లో మార్షల్ ఆర్ట్స్ విభాగం లో గౌరవ డాక్టరేట్ అందుకున్న మాస్టర్ బొబ్బిలి రెడ్డి ని వారు అభినందించారు .ఈ కాలం పిల్లలకి కరాటే వంటి క్రీడలు ఎంతో అవసరం అని అలాగే మన బుద్ధనగర్ సాయిబాబా టెంపుల్ గ్రౌండ్ లో ఎన్నో సంవత్సరాలుగా కరాటే నేర్చుకుంటున్న పిల్లలకి మరియు మాస్టర్ బొబ్బిలి రెడ్డి కి నా పూర్తి ప్రోత్సాహం మరియు సహకారం ఉంటుంది అని మాజీ మేయర్ అమర్ సింగ్ తెలిపారు

# 45 రోజుల్లో ? 3.20 కోట్ల విలువైన 1061 దొంగిలించబడిన మరియు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను సైబరాబాద్ పోలీసులు స్వాధీనం...

## మొబైల్ ఫోన్‌లను సంబంధిత యజమానులకు అప్పగింత.... మొబైల్ రికవరీలో సైబరాబాద్ పోలీసుల కృషిని ప్రశంసించిన... డీసీపీ క్రైమ్స్ ఎ. ముత్యం రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** 9వ దశ రికవరీ ఆపరేషన్లలో భాగంగా, డీసీపీ క్రైమ్స్ ఎ. ముత్యం రెడ్డి నాయకత్వంలో, సైబరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సీసీఎస్ లోని ఐదు జోన్‌లు 1061 దొంగిలించబడిన మరియు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను విజయవంతంగా స్వాధీనం చేసుకున్నాయి.గత 45 రోజుల్లో, సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ ఉపయోగించి సుమారు ? 3.20 కోట్ల విలువైన మొత్తం 1061 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ పరికరాలను గురువారం 16.10.2025.సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆఫీస్ లాన్‌లో జరిగిన కార్యక్రమంలో అధికారికంగా వాటి నిజమైన యజమానులకు అప్పగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, డీసీపీ క్రైమ్స్ ఎ. ముత్యం రెడ్డి ఇలా అన్నారు.గత 45 రోజుల్లోనే, మేము 1061 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నాము. జోన్ వారీగా రికవరీ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. మాదాపూర్ సిసిఎస్ %–% 240, బాలానగర్ సిసిఎస్ %–% 188, మేడ్చల్ సిసిఎస్ %–% 195, రాజేంద్రనగర్ సి సి ఎస్ %–% 233, మరియు శంషాబాద్ సి సి ఎస్ %– 205.

%పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో లేదా సీఈ ఐఆర్ పోర్టల్ ద్వారా వెంటనే నివేదించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. మొబైల్ ఫోన్‌లలో తరచుగా సున్నితమైన వ్యక్తిగత డేటా మరియు భావోద్వేగ విలువ ఉంటాయి, ఇది సకాలంలో రికవరీని కీలకంగా మారుస్తుందని ఆయన గుర్తించారు. దుర్వినియోగాన్ని నిరోధించడంలో మరియు వేగవంతమైన రికవరీలను నిర్ధారించడంలో సి ఐ ఆర్ పోర్టల్ కీలక పాత్ర పోషిస్తుంది.

అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న సి ఈ ఐ ఆర్ పోర్టల్‌ను పూర్తిగా ఉపయోగించుకోవాలని డిసిపి ముత్యం రెడ్డి పౌరులను కోరారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మరియు అనుమానాస్పద లేదా తెలియని లింక్‌లపై క్లిక్ చేయకుండా ఉండాలని కూడా ఆయన ప్రజలకు సూచించారు. సైబర్ నేరాలకు సంబంధించిన సమస్యల కోసం, జాతీయ సైబర్ నేర హెల్ప్‌లైన్ 1930ని సంప్రదించాలని లేదా %ఏఎవతీఏతీఱఎవ.స్త్రశీజ.ఱఅ%లో ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన సిఫార్సు చేశారు.

క్రైమ్స్ ఏ డి సి పి కె. రామ్ కుమార్ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్‌లు మన దైనందిన జీవితంలో చాలా ముఖ్యమైనవి మరియు వ్యక్తిగత, వ్యాపార మరియు ఆర్థిక సమాచారాన్ని కలిగి ఉంటాయి. ఫోన్ దొంగతనాలు పెరుగుతున్నందున, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి. మీ ఫోన్ పోయినా లేదా దొంగిలించబడినా, వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో లేదా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో నివేదించండి. సి ఈ ఐ ఆర్ వ్యవస్థ దాని ఐ ఎం ఈ ఐ నంబర్‌ను ఉపయోగించి మీ ఫోన్‌ను బ్లాక్ చేయగలదు, కాబట్టి ఎవరూ దానిని దుర్వినియోగం చేయలేరు. మీ ఫోన్ దొరికినప్పుడు, దానిని అన్‌బ్లాక్ చేసి మళ్ళీ ఉపయోగించవచ్చు.2023 నుండి, సైబరాబాద్ పోలీసులు సి సి ఎస్ సైబరాబాద్ మరియు ఐటీ సెల్ సి ఎ టి సహాయంతో సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా 1,061 ఫోన్‌లతో సహా 13,423 ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. దేశంలో మొబైల్ రికవరీలలో తెలంగాణ పోలీసులు ముందంజలో ఉన్నారు. దొంగిలించబడిన ఫోన్‌లను తిరిగి పొందడంలో పోలీసులకు సహాయం చేయడానికి ప్రజల మద్దతు చాలా ముఖ్యం.కొనసాగిన ఫోన్ల లబ్ధిదారులు తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు మరియు వారి అనుభవాలను పంచుకున్నారు.

గచ్చిబౌలికి చెందిన ఒక ఐటీ ఉద్యోగి తన ఫోన్‌ను పండ్ల మార్కెట్‌లో పోగొట్టుకున్నాడు, ఆ తర్వాత దొంగలు సైబర్ నేరం కింద అతని ఖాతా నుండి ?2 లక్షలు విత్‌డ్రా చేయడానికి ప్రయత్నించారు. అతను వెంటనే సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేశాడు. పోలీసులు అతని ఖాతాలను త్వరగా స్తంభింపజేసి, మరిన్ని విత్‌డ్రాలను నిరోధించారు, తరువాత ఫోన్‌ను ట్రాక్ చేసి తిరిగి పొందారు. సైబరాబాద్ పోలీసుల వేగవంతమైన మరియు సమర్థవంతమైన చర్యను బాధితుడు అభినందించాడు.

ఉదయం ఒక ఆలయాన్ని సందర్శించేటప్పుడు ఒక వ్యక్తి తన ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. అతను దానిని తన బైక్‌పై మర్చిపోయాడు మరియు తరువాత అది కనిపించలేదు. అతను పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు మరియు కొద్దిసేపటికే, పోలీసులు అతని ఫోన్‌ను ట్రాక్ చేసి తిరిగి పొందారు. సత్వర చర్యకు బాధితుడు తెలంగాణ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు.ఈ ఆపరేషన్‌లో అత్యుత్తమంగా పనిచేసిన క్రైమ్స్–1 ఎడిసిపి రామ్ కుమార్, సిసిఎస్ ఎసిపి కె. నాగేశ్వర్ రావు, మాదాపూర్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్, శంషాబాద్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ కె. రవి కుమార్, బాలానగర్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ ఎ. రవికుమార్, మేడ్చల్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ దాలినాయుడు, రాజేంద్రనగర్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ పి. రాజేష్‌తో పాటు వారి ఎఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు మరియు మొత్తం సిసిఎస్ బృందం యొక్క అంకితభావ కృషిని డీసీపీ క్రైమ్స్ ఎ. ముత్యం రెడ్డి ప్రశంసించారు.

# షీ టీమ్స్, సైబర్ నేరాలపై, టి సేఫ్ యాప్ పై అవగాహన సదస్సు







**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీ కె నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో, కోదాడ షి టీమ్ సిబ్బంది పట్టణంలో గల సుగుణ జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కోదాడ షి టీమ్ ఎస్ ఐ మల్లేష్ మాట్లాడుతూ షీ టీమ్స్, మహిళల భద్రత మరియు రక్షణ, సైబర్ నేరాలు మరియు టీ సేఫ్ యాప్ ను ప్రయాణిస్తున్నప్పుడు ఉపయోగించుకోవాలని తెలిపినారు. ప్రతి మహిళ సెల్ లో టి సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఉండాలని అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమం నందు షీ టీమ్ మహిళా హెడ్ కానిస్టేబుల్ కవిత, కానిస్టేబుల్ సాయి జ్యోతి, నాగేంద్ర బాబు, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# 42శాతం బిసి రిజర్వేషన్ కోసం ఈ నెల 18న జరిగే రాష్ట్ర బంద్ ను విజయవంతం చేద్దాం.

**నమస్తే హైదరాబాద్ :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జెఎసి) యిచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు సిపిఐ (ఎం–ఎల్) న్యూ డెమోక్రసీ పూర్తిస్థాయి మద్దతు ప్రకటిస్తున్నది. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ మాట్లాడుతూ, 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెం.9 ని హైకోర్టు కొట్టి వేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బిసి జెఎసి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో యీ రిజర్వేషన్లను చేర్చడం ద్వారా దీన్ని సాకారం చేయాలనే డిమాండ్తో 18న రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చింది. న్యాయసమ్మతమైన ఈ బంద్ పిలుపుకు రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు, అన్నింటికన్నీ పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని మా పార్టీ సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ కోరుతున్నది. కేంద్ర ప్రభుత్వం ఈ న్యాయమైన డిమాండ్ని రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చి, రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మా పార్టీ కోరుతున్నది రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినా, యిటు రాష్ట్ర గవర్నర్ కానీ, అటు కేంద్ర ప్రభుత్వం గానీ పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బిసి ప్రజానీకం నేడు




భావిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలూ, సంస్థలూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం సాగే రాష్ట్ర బంద్ లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయం మ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం





**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండలం భీఖ్య తండా గ్రామంలో శ్రీ ఆంజనేయం – మ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంభించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి.

ఇట్టి కార్యక్రమం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇదయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరన్న, జిపిఓ వినోద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ భాస్కర్, గ్రామశాఖ అధ్యక్షులు స్వామి, మంగ్య మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఉన్నత లక్ష్యాలు పెంచుకొని సాధించేందుకు కృషి చేయాలి.


## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.





**నమస్తే హైదరాబాద్** జీవితంలో ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం కోదాడ పట్టణం లోని బాలాజీ నగర్ లో కే. ఆర్. ఆర్. జూనియర్ కళాశాల, జడ్పీ హెచ్ ఎస్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ లను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇంటర్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై మోటివేషన్ చేశారు. కే ఆర్ ఆర్ కళాశాలకు గొప్ప చరిత్ర ఉందని, ఇంటర్ లో మంచి ఫలితాలు సాధిస్తున్నారని ఈ సంవత్సరం కుడా అలాగే కొనసాగించి మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు, అధ్యాపకులు కష్టపడాలని అన్నారు.జీవితంలో ముఖ్యమైన అంశాలకీ సంబంధించి జీవితంలో స్థిరపడిన పెద్దల సలహాలు తీసుకోని 5 సంవత్సరాల తర్వాత భవిష్యత్తులో ఎలా స్థిరపడితే బాగుంటుందో ఇంటర్లోనే నిర్ణయించుకొని దానికి తగ్గట్టుగా కార్యాచరణ మొదలు పెట్టాలని అలాగే ప్రతి ఒక్కరికి వేరు వేరు లైఫ్ స్టైల్స్ ఉంటాయని దానికి తగట్టుగా ఆప్షన్స్ ఎంచుకోవాలని చెప్పారు. విద్యార్థుల సామర్థ్యంను బట్టి భవిష్యత్ ఉంటుంది. కాబట్టి ఎంచుకున్న సబ్జెక్ట్స్ పై నాలేడ్జ్, స్కిల్స్, పర్సనాల్టీ పెంచుకోవటం ద్వారా లక్ష్యాలను చేరుకోవచ్చని తెలిపారు. సిబ్బంది హాజరు వివరాలు పరిశీలించి సమయపాలన పాటించాలని అన్నారు. టాయిలెట్స్ కావాలని అధ్యాపకులు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా త్వరలో పనులు ప్రారంభించాలని డి.ఇ. రమేష్ ని ఆదేశించారు. తదుపరి జడ్పీ హెచ్ ఎస్ ని సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రలోని చిన్నారులతో ముచ్చటించారు. వారి పేర్లు అడిగి తెలుసుకున్నారు. రుచి కరంగా వంటలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సూర్య నారాయణ, తహసీల్దార్ వాజీద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి,అధ్యాపకులు పిచ్చిరెడ్డి, ఎం ఈ ఓ సలీం షరీఫ్, ప్రధాన ఉపాధ్యాయులు ఇందిరా, వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు , ఆర్ ఐ. రాజేష్, అధికారులు సిబ్బంది, ప్రజలు, తదితరులు కలెక్టర్ వెంట హాజరయ్యారు.

# ఎన్ హెచ్ఆర్పిసి విశాఖపట్నం ఉమెన్ సెల్ చైర్మన్ గా జి .పోలమ్మ ఎంపిక



**నమస్తే హైదరాబాద్ :** జాతీయ మానవ హక్కుల పరిరక్షణ మండలి సంస్థ ఉమెన్ సెల్ విశాఖపట్నం పట్టణ చైర్మన్ గా గర్భపు పోలమ్మ గారు ఎంపికయ్యారని ఉమెన్ సెల్ డైరెక్టర్ కే ఉమామహేశ్వరి గారు గురువారం నేషనల్ కోరు కమిటీ మరియు లీగల్ అడ్వైజర్ కమిటీ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయని అన్నారు అంతరం ఉమామహేశ్వరి గారు మాట్లాడుతూ మహిళల పరీక్షరక్షణ సంరక్షణ బాల్యవివాహాలను అరికట్టే దిశగా జాతీయస్థాయిలో తెలుగు రాష్ట్రాల్లో సంస్థ నిర్వహిస్తుందని కావున నూతనంగా నియమితులైన మహిళ చైర్మన్లు సభ్యులు వాలంటరీస్ సంస్థ అభివృద్ధి కోసం గౌరవప్రదంగా కృషి పట్టుదలతో భారత రాజ్యాంగంలోని మహిళల చట్టాలను అవగాహన కల్పిస్తూ బాల్యవివాహాలను అరికట్టే విధంగా విధులు నిర్వహించాలని అధికారికంగా తెలియజేశారు

# శ్రీ ఆంజనేయం మ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం





**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండలం భీఖ్య తండా గ్రామంలో శ్రీ ఆంజనేయం - మ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంభించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి.

ఇట్టి కార్యక్రమం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇదయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరన్న, జిపిఓ వినోద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ భాస్కర్, గ్రామశాఖ అధ్యక్షులు స్వామి, మంగ్య మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**నమస్తే హైదరాబాద్ :** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను తొలి సారిగా సందర్శించారు. ఈ సందర్భంగా కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి,హసన్ పర్తి ఇన్స్ స్పెక్టర్ చేరాలు పోలీస్ కమిషనర్ కు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ పరిధి లోని గ్రామాలు, ఎలాంటి ఫిర్యాదులు అధికంగా నమోదవుతాయి. నేరాల నియంత్రణకై తీసుకుంటున్న చర్యలు, రౌడీ షీటర్లు,అనుమానిత వ్యక్తుల వివరాలతో పాటు స్టేషన్ అధికారులు,సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై సీపీ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, హన్మకొండ కరీంనగర్ ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకుంటున్న చర్యలపై సీపీ ఆరా తీశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బాధితులకు పారదర్శకంగా న్యాయం అందించాలని, నీతి, నిజాయితీగా విధులు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని పొందాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# ఘనంగా గ్యార్మీ వేడుకలు పెద్దవడుగూరు, బీసీ కాలనీలో.!!



**నమస్తే హైదరాబాద్ :**మండల కేంద్రమైన పెద్దవడుగూరు, బీసీ కాలనీలో జండా కట్ట వద్ద గ్యార్మీ వేడుకలను స్థానిక ముస్లిం యువకుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరుడు దవల,మాట్లాడుతూ గ్యార్మీ పండుగను ఎంతో సంతోషంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడుచుకోవాలని, ఇతరుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ జీవలి, మహబూబాషా, మహమ్మద్ రఫీ, ముస్లిం సోదరులు అంత పాల్గొన్నారు,

# పేద ప్రజల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

**బాధిత కుటుంబానికి రూ.1,50,000/-ల ఎల్ ఓ సీ కాపీనీ నేడు వారి కుటుంబసభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు..**

**ఆపదకాలంలోఅండగా నిలిచిన ఎమ్మెల్యేనాగరాజు కు కృతజ్ఞతలు తెలిపిన బొమ్మకంటి యాకయ్య కుటుంబ సభ్యులు..**



**నమస్తే హైదరాబాద్ :**హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నేడు హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని రాంనగర్ గ్రామానికి చెందిన బొమ్మకంటి యాకయ్య కిడ్నీ సమస్య తో బాధపడుతున్న క్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి నుంచి రూ.1,50,000 (1లక్షల 50 వేల రూపాయలు) ఎల్ఓసి కాపీనీ వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి లో చికిత్స కోసం బొమ్మకంటి యాకయ్య కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సీ కాపీనీ అందజేశారు....

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు...

నా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికి విజ్ఞప్తి లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రిల దోపిడికి గురై అప్పుల పాలు కావద్దనీ విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ వెళ్లి నేను ఇచ్చే ఎల్వోసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలనీ ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు...

ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు బొమ్మకంటి యాకయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు.....

ఈ కార్యక్రమంలో హన్మకొండ జవహర్ బాల్ మంచ్ ఛైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, మండల నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, బొమ్మనేని రాకేష్ రెడ్డి, ఆకులపల్లి మహేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు....

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించిన నేత వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి

## గంగసాని హుస్సేన్ రెడ్డి (పామూరు మండల వైసీపీ అధ్యక్షుడు)



**నమస్తే హైదరాబాద్ :** అంబేద్కర్ ఆశయాలను కొనసాగించిన వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని పామూరు మండలం వైసిపి అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. గురువారంకనిగిరి నియోజకవర్గ యసి సెల్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టి క్రిస్టియన్ మైనార్టీ ల అవగాహన సదస్సు వైసీపీ కార్యాలయంలో జరిగినది. ఈ కార్యక్రమానికి పామూరు మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి , రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు గూడూరి అనిల్ బాబు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు గంగాసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు వైసీపీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోనె సంక్షేమ ఫలాలు అందాయని ఆయన అన్నారు. వైసీపీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గట్ల విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడొచ్చినా తప్పకుండా ఈసారి వైసీపీ అధికారంలోకి వస్తుందని అన్నారు కనిగిరి నియోజకవర్గం లో దద్దాల నారాయణ యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని అన్నారు, వైసిపి జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జొన్నగట్ల గోవిందయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సాధికారత వైసీపీ ప్రభుత్వంలోనే జరిగిందని అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎస్సి, ఎస్టీలను ప్రభుత్వ పథకాలకు దూరం చేస్తుందని ఆయన అన్నారు కనిగిరి నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాసులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రాజకీయ రిజర్వేషన్ల అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు గూడూరి అనిల్ బాబు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో దద్దాల నారాయణ యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అందుకోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని ఆయన అన్నారు అనంతరం ముఖ్య అతిథి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కటికల వెంకటరత్నం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో బడుగు బలహీన వర్గాలకే అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరిగేలా అన్ని పథకాలను కులం ప్రాంతం పార్టీ లకు అతీతంగా ప్రతి ఒక్కరికి నేరుగా అందించిన ఘనత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు అలానే కనిగిరి నియోజకవర్గం లో దద్దాల నారాయణ యాదవ్ 2024 ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓడిపోయినప్పటికీ ఓటమి నైరాస్యం ఎక్కడ కనపరచకుండా ప్రజలకు పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ పార్టీ పిలుపునిచ్చిన ప్రతీ కార్యక్రమంలో చురుకుగా పనిచేస్తున్నారని అన్నారు ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ గారి నాయకత్వంలో కనిగిరి నియోజకవర్గంలో వైసీపీని 2029 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలపై ఉందని అన్నారు వైసీపీ అధికారంలో ఉంటేనే రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమం జరుగుతుందని అన్నారు నేడు కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలను ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించడం తప్ప ఎవరికీ మేలు చేసే కార్యక్రమం చేయడం లేదని అన్నారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ లందరూ సంఘటితమై దద్దాల నారాయణ యాదవ్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు అనంతరం విశిష్ట అతిధులను మండల పార్టీ అధ్యక్షులు రంగసాని హుస్సేన్ రెడ్డి మండల పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఘనంగా సన్మానించారు అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ఎస్సి, ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ నాయకులకు మండల పార్టీ అధ్యక్షులు గంగాసాని హుస్సేన్ రెడ్డి భోజనం ఏర్పాట్లను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయనకు ఎస్సీ సెల్ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పామూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు తాతపూడి రాము పామూరు పట్టణం వైసీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ బాషా వైసీపీ పార్టీ పామూరు మండలం యూత్ అధ్యక్షులు యాదల సాయి , మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, పామూరు మండలం వైస్ ఎంపీపీ గంధం యేసు రత్నం, పామూరు మండలం వైసిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇండ్ల నందకిషోర్, పామూరు మండల ప్రధాన కార్యదర్శి పాలేటి ప్రేమ్ కుమార్, పామూరు మండలం క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఎండ్లూరి సాల్మన్, పామూరు మండలం మహిళా విభాగం ఉప అధ్యక్షురాలు శ్రీమతి సవరం రత్తమ్మ, గంధం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ కార్పొరేషన్‌కు పూర్వ వైభవం తాజాగా పాడేరు ఐటీడీఏకు రూ.19.73 కోట్లు మంజూరు

**గత ఏడాదే పూర్తయిన చైర్మన్, డైరెక్టర్ల నియామకం**

**నిధుల మంజూరుతో కూటమి ప్రభుత్వంపై గిరిజనులకు పెరిగిన నమ్మకం**

**గత వైసీపీ ఐదేళ్ల పాలనలో కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యం**

**వార్డు సభ్యుడి నుంచి పార్లమెంట్ సభ్యుడి వరకు ఆ పార్టీ వాళ్లే ఉండడంతో నోరు మెదపని వైనం**

**నమస్తే హైదరాబాద్ :** :రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం గిరిజనుల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధికి చర్యలు చేపట్టే ట్రైబల్ కార్పొరేషన్(ట్రైకార్)కు పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు అడుగులు వేస్తున్నది. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో ట్రైబల్ కార్పొరేషన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర వాటికి మళ్లించేయడంతో గిరిజనులకు ఎటువంటి లబ్ధి చేకూరలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ట్రైబల్ కార్పొరేషన్‌కు చైర్మన్‌తో సహా పదిహేను మంది డైరెక్టర్లను నియమించింది. అలాగే తాజాగా రూ.19 కోట్ల 73 లక్షలు మంజూరు చేసింది. దీంతో ట్రైబల్ కార్పొరేషన్‌కు పూర్వ వైభవం వస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.ఐటీడీఏల పరిధిలో ఉండే గిరిజనుల స్వయం ఉపాధి, వ్యాపారాలు, వ్యవసాయం, పశుపోషణ రంగాలతో పాటు వారి సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు అమలు, వృత్తి నైపుణ్య, పోటీ పరీక్షల శిక్షణలు అందించేందుకు 1976లోనే ట్రైబల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ట్రైబల్ కార్పొరేషన్ ద్వారా గిరిజనుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం వంటి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు.


వైసీపీ పాలనలో జీవం కోల్పోయిన కార్పొరేషన్ వైసీపీ అధికారంలోకి వచ్చిన 2019 నుంచి ట్రైబల్ కార్పొరేషన్ తన ఉనికిని కోల్పోయింది. గిరిజనుల కోసం ప్రత్యేకంగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే నిధులను వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఇతర పథకాలకు మళ్లించేసింది. వాస్తవానికి ఏడాదికి ట్రైబల్ కార్పొరేషన్ ద్వారా సుమారుగా రూ.150 కోట్ల నుంచి రూ.200 కోట్లు వరకు వ్యయం చేస్తారు. కానీ గత వైసీపీ ప్రభుత్వం అవేవి పట్టించుకోకుండా ఆయా నిధులను గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం వ్యయం చేయలేదు. అయితే ట్రైబల్ కార్పొరేషన్‌కు చైర్మన్, డైరెక్టర్ల పదవులను మాత్రం భర్తీ చేసి వారికి నెల నెలా లక్షలాది రూపాయలు గౌరవ వేతనాలు అందించింది. ట్రైబల్ కార్పొరేషన్‌కు కమిటీ ఉన్నప్పటికీ దాని ద్వారా ఐదేళ్ల కాలంలో ఒక్క పైసా వ్యయం చేయకపోవడం గమనార్హం. అయితే గిరిజన ప్రాంతంలో వార్డు సభ్యుడు మొదలుకుని పార్లమెంట్ సభ్యుడి వరకు వైసీపీకి చెందిన వాళ్లే ఉండడంతో గిరిజనుల ఆర్థికాభివృద్ధికి దోహదపడే ట్రైబల్ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసినా ఐదేళ్లు ఎవరూ పట్టించుకోలేదు. పాడేరు ఐటీడీఏకు నిధులు మంజూరువైసీపీ పాలనలో జీవం కోల్పోయిన ట్రైబల్ కార్పొరేషన్‌కు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని మొత్తం 8 ఐటీడీఏలకు తొలి విడతగా రూ.67 కోట్ల 26 లక్షలు విడుదల చేయగా, దానిలో పాడేరు ఐటీడీఏకు రూ.19 కోట్ల 73 లక్షలు కేటాయించింది. దీంతో కూటమి ప్రభుత్వం ట్రైబల్ కార్పొరేషన్‌కు జీవం పోసి, పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు కృషి చేస్తుందని గిరిజనులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఐటీడీఏల పరిధిలో గిరిజనుల సామాజిక, ఆర్థిక ప్రగతికి ట్రైబల్ కార్పొరేషన్ ద్వారా పథకాలు, శిక్షణలు, రుణాలు అందించడం జరుగుతుంది. దీంతో ఈ కార్పొరేషన్ సేవలు గిరిజనులకు ఎంతో కీలకం. ట్రైబల్ కార్పొరేషన్ చైర్మన్‌తో సహా పదిహేను మంది సభ్యులను నామినేటెడ్ పద్ధతిలో నియమించడం, తాజాగా నిధులు విడుదలతో కూటమి ప్రభుత్వ హయాంలో ట్రైబల్ కార్పొరేషన్ పూర్వ వైభవాన్ని పొందుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు డీజీపీ హరీష్ గుప్తా

**నమస్తే హైదరాబాద్ :** సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని డిజిపి హరీష్ గుప్తా గురువారం అన్నారు 'వ్యక్తులు, వ్యవస్థల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా, దురుద్దేశాలు ఆపాదిస్తూ, అసత్యాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా, అనుచిత, విద్వేషపూరిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవనిరాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తున్న కొందర్ని ఇప్పటికే గుర్తించామనితప్పుడు వార్తలు ప్రచారం చేయడమూ నేరమేననిసామాజిక మాధ్యమ పోస్టుల ద్వారా సమాజంలో ఉద్రిక్తతలు సృష్టించేందుకు యత్నించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు ఎంతటి పెద్ద వ్యక్తులైనా చట్టం నుంచి తప్పించుకోలేరన్నారుసామాజిక మాధ్యమాలపై నిరంతర నిఘా ఉందని వాస్తవాలకు విరు ద్ధంగా ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా, పోలీసు శాఖను అపఖ్యాతిపాలే సేలా పోస్టులు పెట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు



# దీపావళి సందర్భంగా దేశవ్యాప్తంగా రైతులకు మోదీ సర్కార్ శుభవార్త!



**నమస్తే హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుంది. రైతులకు ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 21వ విడత డబ్బులను వారి అకౌంట్లలో వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని ప్రకృతి విపత్తు ఎదుర్కొన్న రాష్ట్రాల్లో పీఎం కిసాన్ డబ్బులను రైతుల అకౌంట్లలో వేశారు. అలాగే ఈ దీపావళి పండగ నాటికి పీఎం కిసాన్ డబ్బులు దేశ వ్యాప్తంగా ఉన్న రైతుల అకౌంట్లలో జమ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.పీఎం కిసాన్ యోజన అనేది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వ పథకం. రైతులకు ఆర్థిక సహాయం అందించడానికి ఈ పథకం ప్రారంభించారు. గతంలో 20వ విడతను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 2, 2025న వారణాసి నుండి విడుదల చేశారు. ప్రతి ఏడాది రైతుల అకౌంట్లలో మొత్తం రూ.6000 మూడు విడతల్లో రైతుల అకౌంట్లలో వేస్తోంది కేంద్ర ప్రభుత్వం.

అయితే ఈ ఏడాది ఇప్పటికే రెండు విడతల్లో రూ.4000 రైతుల అకౌంట్లలో జమ కాగా, మరో రూ.2000 రైతుల అకౌంట్లలో వేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. పీఎం కిసాన్ యోజన పథకం దేశ వ్యాప్తంగా ఉన్న రైతులందరికీ అమలు అవుతోంది. పీఎం కిసాన్ యోజన కింద అందిస్తున్న ఆర్థిక సహాయం పూర్తిగా రైతుల అకౌంట్లలో నేరుగా డైరక్ట్ టు బెనిఫిషియరీ ట్రాన్స్ ఫర్ పద్ధతిన జమ చేయనున్నారు. ఈ డబ్బును కేంద్ర ప్రభుత్వం రైతులకు రుణం రూపంలో కానీ, సబ్సిడీ రూపంలో కానీ అందివ్వడం లేదు. ఈ మొత్తం పూర్తిగా ఆర్థిక సహాయం రూపంలోనే అందిస్తున్నారు. రైతులు ఈ డబ్బులను వ్యవసాయ, వ్యవసాయేతర ఖర్చుల కోసం వాడుకోవచ్చు.

# పర్యాటకుల స్వర్గ ధామంలో సూపర్.. జీఎస్టీపై ఆకట్టుకుంటున్న సైకత శిల్పం..!



బీచ్‌లో ముచ్చటైన శిల్పం

**నమస్తే హైదరాబాద్ :** జీఎస్టీ తగ్గింపుపై పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్లో జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాయి. ఈ క్రమంలోనే బాపట్ల జిల్లా కలెక్టర్ వినూత్న కార్యక్రమం చేపట్టారు. బాపట్ల జిల్లాలో అనేక బీచ్ లున్నాయి. సూర్యలంక, రామాపురం, చీరాల బీచ్ లకు పర్యాటకులు పెద్ద ఎత్తున క్యూ కడుతుంటారు. వీరందరికి తెలిసేలా సైకత శిల్పం ఏర్పాటు చేయాలని కలెక్టర్ వినోద్ కుమార్ నిర్ణయించారు. వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.భారీ సైకత శిల్పాలు ఏర్పాటు చేయడంతో పేరుగాంచిన విజయవాడకు చెందిన బాలాజీకి చెప్పి సైకత శిల్పం ఏర్పాటు చేయించారు. బాలాజీ రెండు రోజుల పాటు కష్టపడి అద్భుతంగా సైకత శిల్పాన్ని తీర్చి దిద్దాడు. గతంలోనూ అనేక శిల్పాలను రూపొందించిన బాలాజీ మరోసారి అందరిని కట్టిపడేసేలా శిల్పాన్ని చెక్కాడు. సైకత శిల్పంలో వివిధ రంగులను అమర్చారు. సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్ క్యాప్షన్ ను జోడించారు. ముఖ్యంగా జిఎస్టీ తగ్గింపుతో పర్యాటకులకు జరుగుతున్న మేలు తెలిసేలా పలు అంశాలను చూడచక్కగా తయారు చేశారు. వసతిపై 5%, సాధారణ రెస్టారెంట్లపై 5శాతం జిఎస్టీ విధించినట్లు తెలిసేలా ప్రత్యేక రూపొందించారు. పర్యాటకులు బొమ్మలు వారితో పాటు కారు ఏర్పాటు చేసిన విధానం చూపరులను ఆకట్టుకుంటుంది. నాలుగు రోజుల పాటు ఈ సైకత శిల్పం బీచ్ లో ఉంటుందని పర్యాటకులంతా ఈ సైకత శిల్పాన్ని చూడవచ్చని కలెక్టర్ వినోద్ కుమార్ చెప్పారు. బీచ్ కు వచ్చిన పర్యాటకులు షాపింగ్ చేసేందుకు ప్రత్యేక డిస్కౌంట్లను ఆఫర్ చేస్తున్నట్లు తెలిపారు. వీకెండ్స్ లో పర్యాటకులను ఆకట్టుకునేందుకు మరిన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేస్తునట్లు ఆయన చెప్పారు.

# ఘనంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జన్మదినం

**నమస్తే హైదరాబాద్ :** గోవాలోని ఓ రిసార్టులో గురువారం సాయంత్రం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జన్మదిన వేడుకలను స్థానిక టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కేక్ కట్ చేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు తినిపించారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, టీడీపీ మండల అధ్యక్షుడు రామన్నచౌదరి, న్యాయవాది బీఎస్ కృష్ణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు తలారి మస్తానప్ప, మాజీ పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఫజులు, నాయకులు నందీశ్వర్, యు?గంధర్ పాల్గొన్నారు.



# భవానీ దీక్ష విరమణల షెడ్యూల్ ప్రకటించిన ఇంద్రకీలాద్రి దేవస్థానం



**నమస్తే హైదరాబాద్ :** విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం 2026 నూతన క్యాలెండర్‌ని ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ ఇవాళ(గురువారం) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవానీ దీక్షా విరమణల షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 23వ తేదీన గాజుల అలంకారంలో దర్శనమివ్వనున్నారు దుర్గమ్మ. ఈ నేపథ్యంలో చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ మీడియాతో మాట్లాడారు. ఈ నెల 19వ తేదీన ధన త్రయోదశి సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగం, 20వ తేదీన దీపావళి సందర్భంగా శ్రీ ధనలక్ష్మి పూజ, దీపాలంకరణ, బాణాసంచా వెలిగించడం అనంతరం రాత్రి 7 గంటల నుంచి అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలన్నీ కవాట బంధనం చేస్తున్నట్లు వివరించారు. కార్తీక మాసం సందర్భంగా ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు జరుగుతున్నట్లు వెల్లడించారు. నవంబర్ 1వ తేదీ నుంచి దుర్గమ్మ మండల దీక్షాధారణలు ప్రారంభం అవుతాయని తెలిపారు. నవంబర్ 21వ తేదీ నుంచి దుర్గమ్మ అర్ధమండల దీక్షా ధారణలు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. డిసెంబర్ 4న కలశజ్యోతి ఉత్సవం, డిసెంబర్11 నుంచి 15వ తేదీ వరకు భవానీ దీక్షల విరమణలు ఉంటాయని వివరించారు. ఐదురోజుల పాటు భవానీ దీక్షా విరమణలు జరుగనున్నాయని చెప్పుకొచ్చారు. డిసెంబర్ 15వ తేదీన ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, భవానీ దీక్ష విరమణలు ముగింపు ఉంటుందని తెలిపారు. భవానీ దీక్షా విరమణల సందర్భంగా డిసెంబరు 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు దేవస్థానంలో జరిగే అన్ని ప్రత్యక్ష, పరోక్ష ఆర్జిత సేవలు నిలిపివేస్తున్నట్లు ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ పేర్కొన్నారు.

# ఏపీలో రూ.13,429 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని..



**నమస్తే హైదరాబాద్ :** ప్రధాని నరేంద్ర మోదీ సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ సభా వేదికగా వివిధ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. వర్చువల్ విధానం ద్వారా వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని. వీటిలో రూ. 9449 కోట్ల విలువైన 5 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయగా.. రూ. 1704 కోట్ల విలువైన 8 అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ. 2276 కోట్ల విలువైన 2 ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ.శంకుస్థాపనలు:

విద్యుత్ ట్రాన్స్ మిషన్ వ్యవస్థ - రూ. 2886 కోట్లు
ఓర్వకల్లు-కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ - రూ. 4922 కోట్లు
కొత్త వలస - విజయనగరం మధ్య 4వ లైన్ - రూ. 493 కోట్లు
పెందుర్తి - సింహాచలం నార్త్ మధ్య రైల్ ఫ్లైఓవర్ లైన్ - రూ. 184 కోట్లు
సబ్బవరం-షీలానగర్ జాతీయ రహదారి - రూ. 964 కోట్లు


ప్రారంభోత్సవాలు:

రేణిగుంట - కడప - మదనపల్లె రోడ్డు - రూ. 82 కోట్లు.
కడప - నెల్లూరు - చునియంపల్లి రోడ్లు - రూ. 286 కోట్లు.
కనిగిరి బైపాస్ రోడ్ - రూ. 70 కోట్లు.
గుడివాడ-నూజెండ్ల వద్ద 4లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి - రూ. 98 కోట్లు.
కల్యాణదుర్గం - రాయదుర్గం - మొలకలమూరు రోడ్డు - రూ. 13 కోట్లు.
పీలేరు - కలసూర్ నాలుగు లేన్ల రోడ్ - రూ. 593 కోట్లు.
నిమ్మకూరులోని లో అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ గ్లాసుల ఉత్పత్తి కేంద్రం - రూ. 362 కోట్లు.
చిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ - రూ. 200 కోట్లు.

జాతికి అంకితం:

కొత్తవలస -కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులు- రూ. 546 కోట్లు
శ్రీకాకుళం- అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్‌లైన్ - రూ. 1730 కోట్లు.

# నక్సలిజంపై యుద్ధం.. అమిత్ షా సంచలన ప్రకటన..



**నమస్తే హైదరాబాద్ :** కేంద్ర హోం మంత్రి అమిత్ షా 2026, మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని ప్రతిన బూనిన సంగతి తెలిసిందే. ఆ దిశగా గత కొన్ని నెలల నుంచి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. భద్రతా దళాలు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో విజృంభిస్తున్నాయి. నక్సల్స్‌ను ఏరిపారేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే చాలా మంది నక్సలైట్లు ప్రాణ భయంతో లొంగిపోతున్నారు.

మోస్ట్ వాంటెడ్ లిస్ట్‌లో ఉన్న కీలక నేతలు సైతం లొంగిపోతున్నారు. గత రెండు రోజుల్లో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలలో 258 మంది నక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. దీనిపై కేంద్ర మంత్రి అమిత్ షా తన ఎక్స్ ఖాతాలో గురువారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో .. 'నక్సలిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఇది కీలకమైన రోజు. ఈ రోజు ఛత్తీస్‌గఢ్‌లో 170 మంది నక్సలైట్లు లొంగిపోయారు.నిన్న 27 మంది లొంగిపోయారు. నిన్న మహారాష్ట్రలో 61 మంది నక్సలైట్లు లొంగిపోయారు. కేవలం రెండు రోజుల్లోనే 258 మంది నక్సలైట్లు హింసను వదిలిపెట్టేశారు. నేను వారి నిర్ణయాన్ని అభినందిస్తున్నాను. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేస్తున్న నిరంతర కృషి కారణంగా నక్సలిజం అంతం అవ్వబోతోంది అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

మా లక్ష్యం చాలా స్పష్టంగా ఉంది. ఎవరైనా లొంగిపోవాలని అనుకుంటే వారిని స్వాగతిస్తాము. లేదు గన్నులే పట్టుకుంటాము అంటే మా దళాల దమ్మును ఎదుర్కోండి. నేను మరో సారి విన్నవిస్తున్నా.. ఇప్పటికైనా నక్సలిజాన్ని వదిలేసేయండి. 2026, మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజం నిర్మూలనకు కట్టుబడి ఉన్నాము' అని అన్నారు.

# భారతదేశం-మంగోలియా మధ్య 6 కీలక ఒప్పందాలు.. ఆ దేశ పౌరులకు ఉచిత ఇ-వీసా..!

**నమస్తే హైదరాబాద్ :** మంగోలియా అధ్యక్షుడు ఖురేల్సుఖ్ ఉఖ్నా ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. విద్య, ఇంధనం, రక్షణ, సంస్కృతి, భద్రతతో సహా అనేక రకాల అంశాలపై ఇద్దరు నాయకులు చర్చించారు. రెండు దేశాలు ఆరు అవగాహన ఒప్పందాలపై (%వీశీఖ%) సంతకం చేశాయి. మానవతా సహాయం, మంగోలియాలోని చారిత్రక ప్రదేశాల పునరుద్ధరణ, వలసలు, ఖనిజ అన్వేషణ, డిజిటల్ టెక్నాలజీ రంగాలలో సహకారం అందిపుచ్చుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించుకున్నాయి.మంగోలియాలో భారత సహాయంతో చమురు శుద్ధి కర్మాగారం నిర్మిస్తున్నారు. ఇది 2028 లో కార్యకలాపాలు ప్రారంభించనుంది. ఈ శుద్ధి కర్మాగారం భారత రుణ సహాయంతో %వి%1.7 బిలియన్ (సుమారు రూ. 17,000 కోట్లు) నిర్మించబోతోంది. ఇది ఏటా 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడి చమురును లేదా రోజుకు సుమారు 30,000 బ్యారెళ్ల చమురును శుద్ధి చేస్తుంది. అక్కడ చమురు, గ్యాస్ కోసం అన్వేషిస్తున్న భారతీయ కంపెనీలపై మంగోలియా ఆసక్తి వ్యక్తం చేసింది.మంగోలియన్ పౌరులు భారతదేశాన్ని సందర్శించడానికి ఇప్పుడు ఉచిత ఇ-వీసాలు పొందుతారని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. స్థానిక స్థాయి సహకారాన్ని పెంపొందించడానికి లడఖ్-మంగోలియాలోని అర?ంగై ప్రావిన్స్ మధ్య కొత్త ఒప్పందం కూడా కుదిరింది. మంగోలియన్ యువతకు భారతదేశ సాంస్కృతిక రాయబారులుగా మారే అవకాశాన్ని భారతదేశం కల్పిస్తుందని ప్రధాని మోదీ అన్నారు.అదనంగా, రెండు దేశాల విద్య, మత సంస్థల మధ్య సహకారం మెరుగుపడుతుంది. మంగోలియాలోని గందన్ ఆశ్రమం, భారతదేశంలోని నలంద విశ్వవిద్యాలయం మధ్య ప్రత్యేక భాగస్వామ్యం ఏర్పడింది. భారతదేశం ఇప్పుడు మంగోలియా సరిహద్దు భద్రతా దళాలకు శిక్షణ అందిస్తుంది. వారి కోసం కొత్త కార్యక్రమాలను ప్రారంభిస్తుంది. భారత్-మంగోలియా మధ్య సంబంధం దౌత్య సంబంధాలకే పరిమితం కాదని, ఆధ్యాత్మిక, సన్నిహిత బంధాలపై ఆధారపడి ఉందని ప్రధాని మోదీ అన్నారు. "మా సంబంధం నిజమైన లోతైన ప్రజల సంబంధాలలో ప్రతిబింబిస్తుంది. శతాబ్దాలుగా, రెండు దేశాలు బౌద్ధమతం దారంతో ముడిపడి ఉన్నాయి. దీని కారణంగా, మమ్మల్ని ఆధ్యాత్మిక సోదరులు అని పిలుస్తారు" అని ఆయన అన్నారు. "వచ్చే సంవత్సరం, బుద్ధుని ఇద్దరు గొప్ప శిష్యులైన సరిపుత్ర, మౌద్గల్యాయనుల పవిత్ర అవశేషాలను భారతదేశం నుండి మంగోలియాకు పంపుతామని ప్రధాని మోదీ ప్రకటించారు. దీంతో రెండు దేశాల మధ్య మేధోపరమైన, మతపరమైన సంబంధాలను మరింతగా పెంచుతుందని" ప్రధాని మోదీ అన్నారు.



# గ్రామంలో జాబ్ కార్డు ఉన్న వ్యక్తి ఈ కే వై చేయించుకోవాలి

**నమస్తే హైదరాబాద్ :** :మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ కూలీలు జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈ కే వై చేయించుకోవాలని ఎఫ్ఏ బాలకృష్ణ అన్నారు. ఈ కే వై సుమారుగా 10 రోజుల పైగా జాబ్ కార్డు కలిగిన ప్రతి ఇంటికి దగ్గరికి వెళ్లి ఈ కే వై చేస్తున్నామని గురువారం రోజు వరకు గ్రామంలో ఈ కేవై 60% పూర్తయిందని అన్నారు. ఉపాధి హామీ కూలీలు ఆధార్ కార్డులో ఆంధ్రప్రదేశ్ మరియు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఉన్నటువంటి ఆధార్ కార్డును తెలంగాణ మరియు వనపర్తి జిల్లాగా అప్డేట్ చేసుకున్నవారికి ఈకేవై చేయడానికి అనుకూలంగా ఉందని అన్నారు. ఉపాధి కూలీలు సహకరించి ఎఫ్ ఎ బాలకృష్ణ దగ్గర ఈకేవై చేయించుకోవాలని కోరాడు.



## సినిమా



# వరుసగా వంద కోట్ల సినిమాలు.. హిట్లతో జోష్ మీదున్న హీరో..

సినీరంగంలో హీరోగా, దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకోవడం అంత సులభం కాదు. ఎన్నో సవాళ్లు, కష్టాలు ఎదుర్కొని తమకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్న తారలు గురించి చెప్పక్కర్లేదు. గాడ్ ఫాదర్ లేకపోయినా.. ఫ్యామిలీ పరిస్థితులు సహకరించకపోయినా.. తమ ప్రతిభను నమ్ముకుని ఇండస్ట్రీలో సక్సెస్ అయినవారు ఉన్నారు. అయితే కొడుకులు ఎంత సక్సెస్ అయినప్పటికీ తల్లిదండ్రులు మాత్రం ఇంకా సింపుల్ గానే తమ జీవితాలను గడుపుతున్నారు. ఉదాహరణకు పాన్ ఇండియా స్టార్ హీరో యష్.. స్టార్ డమ్ సంపాదించుకున్నప్పటికీ ఆయన తండ్రి మాత్రం ఇంకా బస్ డ్రైవర్ గానే విధులు నిర్వర్తిస్తున్నారు. అలాగే మరో హీరో తండ్రి సైతం ఇంకా జిరాక్స్ నడిపిస్తూనే ఉన్నారట. ఓవైపు తనయుడు వరుసగా వంద కోట్ల సినిమాలతో హిట్స్ అందుకుంటున్నా.. తన తండ్రి మాత్రం జిరాక్స్ షాప్ నడిపిస్తూ లైఫ్ లీడ్ చేస్తున్నారట. ఆ హీరో మరెవరో కాదండి.. ప్రస్తుతం కోలీవుడ్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టిస్తోన్న హీరో ప్రదీప్ రంగనాథన్.ప్రస్తుతం తమిళం, తెలుగులో దూసుకుపోతున్న యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్. కోమలి సినిమాతో దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చిన ప్రదీప్.. లవ్ టుడే సినిమాతో హీరోగా మారాడు. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే.. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ మూవీ వంద కోట్లు వసూలు చేసింది. ఇక ఈ తర్వాత డ్రాగన్ సినిమాతో మరో వందకోట్ల కలెక్షన్స్ రాబట్టాడు. ఇక ఇప్పుడు హీరోగా మూడో సినిమా డ్యూడ్ సినిమాతో అడియన్స్ ముందుకు వస్తున్నాడు. ఈ చిత్రం అక్టోబర్ 17న విడుదల కానుంది.ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా తమిళ మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ప్రదీప్ మాట్లాడుతూ.. తన ఫ్యామిలీ గురించి చెప్పుకొచ్చాడు. ఇప్పటికీ తన తండ్రి జిరాక్స్ షాప్ నడుపుతున్నారని.. ఆయనకు బయట కనిపించడం ఫేమ్ అవ్వడం ఇష్టం ఉండదని అన్నారు. ఆయనకు కార్ కొనిస్తానని చెప్పినా.. ఇప్పటికీ బస్ లోనే వెళ్తారని.. సింపుల్ బ్యాక్ గ్రౌండ్ ఫ్యామిలీ నుంచి వచ్చిన తాను ఇంజనీరింగ్ లోనే షార్ట్ ఫిల్మ్ స్టార్ట్ చేశానని.. అప్పుడు తన తండ్రి బాధపడ్డారని అన్నారు. ఇది హాబీ కోసమే.. కెరీర్ కాదని చెప్పానని.. కానీ కోమలి రిలీజ్ అయ్యాక అదే కెరీర్ అని తన తండ్రికి చెప్పినట్లు గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం ప్రదీప్ చేసిన కామెంట్స్ ఫిల్మ్ వర్గాల్లో వైరలవుతున్నాయి.







# యాపిల్ ఎలా తింటే మంచిది.. తొక్కతోనా.. తొక్క లేకుండనా..?

ప్రతి రోజు ఒక యాపిల్ తింటే డాక్టర్ అవసరం ఉండదు అనే మాట మనకు తెలిసిందే. యాపిల్ పండు మన ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో అందరికీ తెలుసు. అయితే చాలా మంది యాపిల్‌ను తొక్క తీసి తింటే.. మరికొందరు తొక్కతో సహా తింటారు. నిజానికి ఏ పద్ధతి సరైనదో ఇప్పుడు తెలుసుకుందాం.తొక్కతో తింటేనే ఎక్కువ ప్రయోజనాలు

చాలా మంది పరిశుభ్రత లేదా రుచి కారణంగా యాపిల్ తొక్క తీసి తింటారు. కానీ మీరు యాపిల్ తొక్క తీయకుండా తింటే మీకు ఎక్కువ పోషకాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. యాపిల్ పండు లోపలి భాగం (కోర్) ఫైబర్, విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు, కార్బోహైడ్రేట్లతో నిండి ఉన్నప్పటికీ, యాపిల్ తొక్కలో అనేక అదనపు, ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి.

యాపిల్ పండును తొక్కతో తింటే కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు:

ఊపిరితిత్తుల రక్షణ

యాపిల్ తొక్కలో క్వెర్సెటిన్ అనే ముఖ్యమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనం ఉంటుంది. ఇది అనేక రకాల వ్యాధుల నుంచి మన ఊపిరితిత్తులను రక్షించడానికి సహాయపడుతుంది.గుండెకు ఆరోగ్యం

యాపిల్ తొక్కలలో కనిపించే యాంటీఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడానికి తోడ్పడతాయి. దీని ఫలితంగా మీ గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

బరువు తగ్గడంలో సహాయం

యాపిల్ తొక్కలు పోషకాలతో నిండి ఉంటాయి. ముఖ్యంగా దీనిలోని అధిక ఫైబర్ కంటెంట్ కారణంగా మీకు ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. దీనివల్ల మీరు అతిగా తినకుండా ఉంటారు. ఇది బరువు తగ్గడానికి బాగా సహాయపడుతుంది.

ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ

యాపిల్ తొక్కల్లోని ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, గ్యాస్ లేదా ఉబ్బరంతో బాధపడేవారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేకాకుండా ఇది కాలేయ ఎముకల ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది.

విటమిన్లు, మినరల్స్ నిధి

యాపిల్ తొక్కలో విటమిన్లు %ూా, ఖ, జ% తో పాటు పొటాషియం, కాల్షియం, పాస్పరస్ వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి కిడ్నీలు, గుండె, మెదడు, చర్మం, ఎముకల ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

యాపిల్‌ను తినే ముందు పండును బాగా కడిగి, శుభ్రం చేసుకుని తొక్కతో సహా తినడం ఆరోగ్యానికి అత్యంత ప్రయోజనకరమైన పద్ధతి. అందుకే యాపిల్ తినేటప్పుడు తొక్క తీయకుండా తినడం అలవాటు చేసుకోండి.



# వామ్మో.. చేతులను ఎక్కువగా కడుగుతున్నారా..?

కరోనా వచ్చిన తర్వాత పరిశుభ్రత పెరగింది. ముఖ్యంగా చేతులు కడుక్కోవడంలో. ఇక అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే జరుపుకుంటారు. పరిశుభ్రత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి దీనిని నిర్వహిస్తారు. చేతులు కడుక్కోవడం అనేది అతి ముఖ్యమైన అలవాటు. ఇది విరేచనాలు, జలుబు, ఫ్లూ, కోవిడ్ వంటి అనేక వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. తినడానికి ముందు, టాయిలెట్ తర్వాత, బయటి వస్తువులను తాకిన తర్వాత చేతులు కడుక్కోవడం ఎప్పుడూ మంచిదే. అయితే నిపుణులు దీనిపై ఒక హెచ్చరిక కూడా చేస్తున్నారు. తరచుగా చేతులు కడుక్కోవడం వల్ల కూడా మనకు హాని కలుగుతుంది. చేతులను అతిగా కడుక్కోవడం వల్ల శరీరంలో కలిగే సమస్యలు ఏమిటో తెలుసుకుందాం.ఎక్కువగా చేతులు కడుక్కోవడం వల్ల వచ్చే సమస్యలు:

మనం సబ్బులు, హ్యాండ్ వాష్‌లను ఎక్కువగా ఉపయోగించినప్పుడు.. చర్మం యొక్క సహజ రక్షణ వ్యవస్థ దెబ్బతింటుంది. చర్మంలోని సహజ నూనెలు, మంచి బ్యాక్టీరియా తొలగిపోతాయి. దీని వల్ల ఈ సమస్యలు వస్తాయి..

చర్మం దురద : సబ్బుతో తరచుగా చేతులు కడగడం వల్ల చర్మం పై పొర తొలగిపోతుంది. దీనివల్ల చర్మం పొరలుగా మారుతుంది. దురదగా ఉంటుంది. కొన్నిసార్లు పగుళ్లు కూడా వస్తాయి.సహజ నూనె కోల్పోవడం: చర్మంలోని సహజ నూనెలు చేతులను సాఫ్ట్‌గా ఉంచుతాయి. తరచుగా కడగడం వల్ల ఈ నూనె తొలగిపోయి.. చర్మం పొడిగా, నిర్జీవంగా మారుతుంది.

తామర సమస్య: ఇప్పటికే తామర సమస్య ఉన్నవారికి, తరచుగా చేతులు కడుక్కోవడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతుంది. దీనివల్ల చేతులు చికాకుగా, ఎర్రగా మారతాయి.

చర్మశోథ : చేతులను అతిగా కడుక్కోవడం వల్ల కాంటాక్ట్ చర్మశోథ వస్తుంది. దీని వలన చర్మం వాపు వస్తుంది. దురద, ఎరుపు రంగులోకి మారుతుంది.

ఇన్ఫెక్షన్ ప్రమాదం : చర్మం పగిలిపోయినప్పుడు లేదా పగుళ్లు ఏర్పడినప్పుడు.. బ్యాక్టీరియా సులభంగా లోపలికి ప్రవేశిస్తుంది. ఇది నిజానికి ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదాన్ని మరింత పెంచుతుంది.

చేతులు ఎప్పుడు, ఎలా కడుక్కోవాలి..?

చేతులు కడుక్కోవడం చాలా అవసరం. అయితే అవసరమైనప్పుడు మాత్రమే కడుక్కోవడం మేలు.

# ఆస్ట్రేలియా చేరుకోగానే విరాట్ కోహ్లీ సంచలన ట్వీట్..

భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటనకు చేరుకున్న కొన్ని గంటల్లోనే చేసిన ఒక పోస్ట్ సోషల్ మీడియాలో కలకలం రేపింది. ఆస్ట్రేలియాతో జరగబోయే మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో కోహ్లీ చేసిన ఈ మెసేజ్ తన వన్డే భవిష్యత్తుపై తీవ్ర చర్చకు దారి తీసింది. ముఖ్యంగా 2027 వన్డే ప్రపంచకప్ దృష్ట్యా, కోహ్లీ చేసిన ఈ వ్యాఖ్యలు అభిమానులలో మరింత ఆసక్తిని పెంచాయి. ఇంతకీ కోహ్లీ లో ఏం పోస్ట్ చేశారు? హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ దీనిపై ఎలా స్పందించారు? వంటి వివరాలు తెలుసుకుందాం.భారత సీనియర్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అక్టోబర్ 16న ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో అడుగుపెట్టిన కొద్దిసేపటికే తన అకౌంట్‌లో ఒక సీక్రెట్ మెసేజ్ పోస్ట్ చేశారు. సాధారణంగా వ్యక్తిగత విషయాలను పంచుకోవడానికి ఇష్టపడని కోహ్లీ చేసిన ఈ పోస్ట్ ఆయన వన్డే భవిష్యత్తుపై ఊహాగానాలకు దారి తీసింది. 2027 ప్రపంచకప్‌లో ఆడతారా లేదా అనే ప్రశ్నలు ఎదురవుతున్న నేపథ్యంలో కోహ్లీ "నువ్వు వదిలేయాలని నిర్ణయించుకున్నప్పుడే, నువ్వు నిజంగా ఓడిపోతావు" అంటూ పోస్ట్ చేశారు.కోహ్లీ చేసిన ఈ ట్వీట్ వెంటనే వైరల్‌గా మారింది. ఈ మాటల వెనుక ఉన్న అసలు అర్థం ఏమిటని అభిమానులు, నెటిజన్లు చర్చించుకోవడం మొదలుపెట్టారు. ఇది తనపై విమర్శలు చేసేవారికి, రిటైర్మెంట్ గురించి మాట్లాడేవారికి కోహ్లీ ఇచ్చిన సమాధానమని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఆస్ట్రేలియాతో అక్టోబర్ 19 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్‌తో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. వీరిద్దరి రీఎంట్రీ పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారి తీశాయి.

వెస్టిండీస్‌తో సిరీస్ ముగిసిన తర్వాత గంభీర్ మాట్లాడుతూ.. "వారు (రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ) క్వాలిటీ ప్లేయర్లు. వారి అనుభవం చాలా విలువైనది. 2027 ప్రపంచకప్‌కు ఇంకా రెండున్నర సంవత్సరాలు ఉన్నందున, ప్రజెంట్ పరిస్థితుల మీద దృష్టి పెట్టడం ముఖ్యం. కోహ్లీ, రోహిత్ అద్భుతమైన ఆటగాళ్లు, వారి రాక



జట్టుకు పెద్ద బూస్ట్ అవుతుంది. ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం కావాలని కోరుకుంటున్నా, ముఖ్యంగా ఆస్ట్రేలియాలో జట్టు అద్భుతమైన ప్రదర్శన చేయాలి" అని అన్నారు.గంభీర్ వ్యాఖ్యల తర్వాత ఆస్ట్రేలియా సిరీస్‌లో రోహిత్, కోహ్లీ పేలవంగా ఆడితే, వారిని వన్డే జట్టు నుంచి తప్పిస్తారేమో అనే ఊహాగానాలు మొదలయ్యాయి. దీనికి ప్రతిగానే కోహ్లీ పోరాటం చేయకుండా తగ్గేది లేదంటూ ఈ పోస్ట్ చేశారని అభిమానులు భావిస్తున్నారు. ఆస్ట్రేలియా పర్యటన సీనియర్ క్రికెటర్ల కెరీర్‌ను ప్రభావితం చేసిన చరిత్ర ఉంది. గతంలో రోహిత్, కోహ్లీ ఆస్ట్రేలియాలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఆడటానికి వచ్చినప్పుడు, ఆ పర్యటన తర్వాతే ఇద్దరూ టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు.

చివరిసారిగా కోహ్లీ భారత జట్టు కోసం ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాడు. ఆ టోర్నమెంట్‌లో కఠినమైన పిచ్‌లపై కూడా కోహ్లీ అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడి జట్టును అన్ని గ్రూప్-స్టేజ్ మ్యాచ్‌లలో విజయతీరాలకు చేర్చాడు. 2025లో ఆస్ట్రేలియా టూర్ తర్వాత కోహ్లీ అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడమే కాకుండా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున తన మొదటి ఐపీఎల్ టైటిల్‌ను కూడా గెలుచుకోవడం విశేషం.

# సన్‌రైజర్స్ హైదరాబాద్‌లో అభిషేక్ శర్మ ఎంట్రీ వెనుక ఇంత కథ ఉందా..

భారత టీ20ఐ జట్టు ఓపెనర్ అభిషేక్ శర్మ ఆసియా కప్ 2025లో అద్భుతంగా రాణించి, జట్టును ఛాంపియన్‌గా నిలపడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాట్స్‌మెన్ టాలెంటును టీమిండియా మాజీ హెడ్ కోచ్ ఎప్పుడో గుర్తించారు. ఆయన కారణంగానే అభిషేక్ శర్మకు ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో ఒక అరుదైన అవకాశం లభించింది. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా బౌలర్లను భయపెడుతున్న ఈ బ్యాట్స్‌మెన్, సన్‌రైజర్స్ హైదరాబాద్?లోకి ఎలా వచ్చారనే కథ చాలా ఆసక్తికరంగా ఉంది.అభిషేక్ శర్మ తండ్రి రాజ్‌కుమార్ శర్మ ఇటీవల ఒక పాడ్‌కాస్ట్ సందర్భంగా సన్‌రైజర్స్ హైదరాబాద్?లో అభిషేక్ ఎంట్రీకి సంబంధించిన సీక్రెట్ బయటపెట్టారు. 2018లో కేవలం 17 ఏళ్ల వయస్సులో అభిషేక్ శర్మను ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి తీసుకుంది. తన తొలి మ్యాచ్‌లోనే అభిషేక్ 19 బంతుల్లో 46 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అయినప్పటికీ, ఆ సీజన్‌లో అతనికి కేవలం మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడే అవకాశం లభించింది. ఆ తర్వాత సీజన్‌లో, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడుతున్న శిఖర్ ధావన్?ను తమ జట్టులో చేర్చుకోవడానికి ప్రయత్నించింది.ఢిల్లీ క్యాపిటల్స్ శిఖర్ ధావన్‌ను కోరినప్పుడు, సన్‌రైజర్స్ హైదరాబాద్? మెంటార్ వీవీఎస్ లక్ష్మణ్ శిఖర్ ధావన్‌కు బదులుగా అభిషేక్ శర్మను తమకు ఇవ్వాలని కోరారని రాజ్‌కుమార్ శర్మ వివరించారు. "అభిషేక్ శర్మనే ఎందుకు కావాలి?" అని లక్ష్మణ్‌ను అడగగా, "నాకు తెలియదు, కానీ రాహుల్ ద్రవిడ్ ఈ అబ్బాయి చాలా టాలెంటెడ్ అని, భవిష్యత్తులో చాలా గొప్పగా ఆడతాడని చెప్పాడు" అని లక్ష్మణ్ చెప్పారట. అలా, రాహుల్ ద్రవిడ్ అంచనా, సిఫార్సు కారణంగానే 2019 నుంచి అభిషేక్ శర్మ సన్ రైజర్స్ తరఫున ఆడుతున్నాడు. ఇక్కడే తన టాలెంటును ప్రదర్శించడానికి అతడికి సరైన అవకాశం లభించింది. అభిషేక్ శర్మ సన్ రైజర్స్ తరఫున ఇప్పటివరకు 74 మ్యాచ్‌లు ఆడాడు. ఈ మ్యాచ్‌లలో 27.10 సగటుతో 1753 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 9 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక టీమిండియా తరఫున 24 టీ20ఐ మ్యాచ్‌లలో 36.91 సగటుతో 849 పరుగులు సాధించాడు. ఇందులో రెండు సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అభిషేక్ శర్మ ఆసియా కప్ 2025లో అత్యధిక పరుగులు సాధించి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. అంతకుముందు 2018లో భారత్ అండర్-19 ప్రపంచ కప్ గెలిచిన జట్టులో కూడా అభిషేక్ మెయిన్ ప్లేయర్.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..